కార్లపై పండుగ డిస్కౌంట్

3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమవద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

నిస్సాన్ మ్యాగ్నైట్

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 –20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49–27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

అగార్ వుడ్.. ఆమ్దానీ ఫుల్

- సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు
- నాలుగేండ్లలో అధిక ఆదాయం
- ఈ ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): సువాసనకు.. చక్కని ఆరోగ్యానికి.. గృహోపకరణ వస్తువులకు.. ఇలా ఎన్నో రకాలుగా ఉపయోగపడే 'అగార్ వుడ్' సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అనుకూలమైన వాతావరణం, అధిక ఆదాయం ఇచ్చేది కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఈ పంట సాగును మొదలుపెడుతున్నారు. అటవీ, తోట పంటల సాగులో 'అగార్ వుడ్' రైతులకు సిరులు పండిస్తున్నది. ఇప్పటి వరకు తైవాన్, లావోస్, థాయ్‌లాండ్, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ వంటి దేశాల్లోనే ఈ చెట్లను సాగు చేస్తుండగా..తాజాగా తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సైతం ఈ చెట్లను పెంచడానికి ముందుకొస్తున్నారు.

నాలుగేండ్లకే ఆదాయం..

సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన ఎర్రచందనం, శ్రీగంధం మాదిరే అగార్‌వుడ్. అయితే, ఆ చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు 25 నుంచి 30ఏండ్ల పాటు ఎదురుచూడాలి. అదే అగార్‌వుడ్‌ని సాగుచేస్తే నాలుగేండ్లకే ఆదాయం కళ్లజూడొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి సాగుచేస్తే 40ఏండ్లపాటు పలు రకాలుగా ఈ చెట్టు ఆదాయం తెచ్చిపెడుతుంది. మిగితా చెట్లతో పోలిస్తే అగార్‌వుడ్ చెట్లకు చీడపీడల ప్రభావం ఉండదు. ఈ చెట్లు ఫంగస్‌ను ఆహారంగా మలుచుకొని బలంగా పెరుగుతుంది. నాటిన నాలుగేండ్లకు చెట్టు కాస్త లావు అయ్యాక కాండానికి రంధ్రాలు పెట్టి ఫంగస్‌ను ఎక్కిస్తారు. దీంతో కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలై కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్‌వుడ్ సుగంధ భరితమవుతుంది. అనంతరం ఆ బెరడు తొలగించి సేకరించి చెక్కముక్కలను కిలోల చొప్పున విక్రయిస్తారు. ఒక చెట్టుకు ఆరునెలల్లో సుమారు మూడు కిలోల వరకు చెక్క ముక్కలు వస్తే కిలో ధర రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకూ ఉంటుంది.

నూనెకు డిమాండ్..

అగార్‌వుడ్ చెక్క ముక్కల్ని ప్రాసెస్ చేసి సేకరించే నూనెకు అరబ్ దేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. నాణ్యతను బట్టి లీటరు నూనె ధర రూ.30–70లక్షల వరకు ధర పలుకుతుంది.

అగార్‌వుడ్‌ను ఉపయోగించే ఉత్పత్తులు

- అగరబత్తీలు, ధూపం, అత్తరు తయారీ
- బీడ్స్‌గా దండలు, బ్రెస్‌లెట్లు
- మెడిసిన్, గ్రీన్ టీ పొడి
- గృహోపకరణాలు

జియో దివాళి ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 26: టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తో పాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

విద్యుత్ చార్జీల పెంపు హేయమైన చర్య

- విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను తిరస్కరించాలి
- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి, అక్టోబర్ 26 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే విద్యుత్ చార్జీలను పెంచడం హేయమైన చర్య అని, చార్జీల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 200 యూనిట్లు దాటితే ప్రస్తుతం ఉన్న ఫిక్స్‌డ్ చార్జీలను రూ.10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు ప్రతిపాదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి గృహలక్ష్మీపై ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కొరతను సృష్టించడమే కాకుండా కరెంటు కోతలకు తోడు చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ రైతాంగానికి, మిషన్ భగీరథకు రూ.1200 కోట్లను సబ్సిడీగా ఇచ్చారని, ఇప్పటి ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో రాష్ట్రంలో తీవ్ర విద్యుత్ కొరత ఉండేదని, అప్పటి సీఎం కేసీఆర్ ఈ ఇబ్బందులను అధిగమనించి రైతాంగానికి, పరిశ్రమలకు సరిపడా కరెంటును అందించారని గుర్తు చేశారు. పాలకులకు విజన్ ఉంటే సంపద పెంచి పేదలకు పంచాలని, కానీ, ప్రజలపై కరంటు చార్జీల భారం మోపి సంపద పెంచుకోవాలని చూడడం విడ్డూరంగా ఉందన్నారు. అదనపు ఆదాయం కోసం రూ.18వేల కోట్ల భారం ప్రజలపై మోపాలని చూడడం సరి కాదని, విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను తిరస్కరించాలని కోరారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచి సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని, ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని, సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అదనపు యూనిట్ల ఖర్చు ప్రభుత్వమే భరించాలని, విద్యుత్ డిస్కమ్‌లను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చార్జీల పెంపును విరమించుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజలకు మద్దతుగా అలుపెరగని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

నాసా స్పేస్ యాప్స్ చాలెంజ్‌కు ఎంపికైన విద్యార్థులతో టీ వర్క్ సీఈవో జోగిందర్ తనికెళ్ల

'నాసా' యాప్ చాలెంజ్ గ్లోబల్ నామినీకి కిట్స్ విద్యార్థులు

హసన్‌పర్తి, అక్టోబర్ 26 : గత నెలలో పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ యూనివర్సిటీలో నిర్వహించిన నాసా స్పేస్ యాప్స్ చాలెంజ్‌లో మూడు రాష్ట్రాల నుంచి జ్ఞానవంతులు హాజరు కాగా కిట్స్ (వరంగల్) నుంచి 6 బృందాలు పాల్గొన్నాయి. అందులో మూడు టీమ్‌ల్లో 12 మంది విద్యార్థులు ఉన్నారు. నిఖిల్ మదురవేణ, శ్రీఖర్ శ్రీరామోజు, లక్ష్మీనిరూప్ పాపాని, గుర్మాన్ సింగ్‌బజాజ్, హాసిని, హరిచరణ్, ఈషా, యశ్వంత్, సుహాన్, సహస్ర, మౌర్య, ప్రణతి చక్కటి ప్రతిభ కనబరిచి సెక్యూర్డ్ అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ నామినేషన్‌కు ఎంపికైయినట్లు కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు శనివారం తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. కిట్స్ వరంగల్ ప్రాజెక్ట్‌లో జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేడబ్ల్యూఎస్‌టీ) నుంచి డేటాను ప్రభావితం చేసే ఒక వినూత్న ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్, జేడబ్ల్యూఎస్‌టీ శాస్త్రీయ డేటాను ఉపయోగించి ఇంటరాక్టివ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసి వాస్తవ టెలిస్కోప్ చిత్రాలను ఏఐ–రూపొందించిన విజువల్స్‌తో కలపడం, స్వీయ అభ్యాసం, స్వీయప్రేరణను అధ్యాపకులు విద్యార్థులకు అందించడం వల్ల ఈ విజయం సాధించిందని పేర్కొన్నారు. కాగా, నాసా చాలెంజ్‌కు ఎంపికైన విద్యార్థులను చైర్మన్‌తో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

నయీంనగర్, అక్టోబర్ 26 : జమిలి ఎన్నికలు భారత సమాఖ్య విధానానికి విరుద్ధమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శనివారం బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేవలం పెట్టుబడిదారుల కోసమే జమిలి ఎన్నికలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నదన్నారు. జమిలి ఎన్నికలు మన దేశంలో సాధ్యం కాదని, అది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందన్నారు. శ్రీనివాస్, భిక్షపతి, జ్యోతి, సదాలక్ష్మి, ఎల్లేశ్, రాములు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

హనుమకొండ, అక్టోబర్ 26 : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం విద్యార్థులతో కలిసి హనుమకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జస్వంత్, రాకేశ్‌రెడ్డి, గణేశ్, అభిషేక్, సాయి, సందీప్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బలోపేతానికి కృషి

పరకాల, అక్టోబర 26 : ఆర్టీసీ బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకాల డిపో పరిధిలో నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి మంచి స్పందన ఉందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందన్నారు. డీఎం రవిచంద్రన్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

సుబేదారి, అక్టోబర్ 26 : రక్తదానం చేయడం వల్ల ముగ్గురు ప్రాణాలను కాపాడొచ్చని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కమిషనరేట్ ఆర్మ్‌డ్ రిజర్వు, ట్రాఫిక్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో శనివారం సీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. డీసీపీ రవీందర్ పాల్గొన్నారు.

ఉద్యమకారుడి పాడె మోసిన 'సిరికొండ'

ఆగయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న మండలి బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

శాయంపేట, అక్టోబర్ 26 : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు పెంచాల ఆగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం పెద్దకోడెపాకలో అంత్యక్రియలు నిర్వహించారు. శాసన మండలి బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి గ్రామానికి చేరుకుని ఆగయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు. పాడె మోసి నివాళులర్పించారు.

భగీరథ నీరు డ్రైనేజీ పాలు..

లీకేజీతో వృథాగా పోతున్న భగీరథ నీరు

శాయంపేట, అక్టోబర్ 26 : ప్రజలకు దాహార్తిని తీర్చే మిషన్ భగీరథ నీరు డ్రైనేజీ పాలవుతోంది. శాయంపేటలో కుమ్మరి వాడలో, శాయంపేట నుంచి కొత్తగట్టు సింగారం వెళ్లే దారిలోనూ శనివారం సాయంత్రం భగీరథ పైపులైన్ ఎయిర్ వాల్వ్ లీకేజీతో నీళ్లు వృథాగా పోయినట్లు ప్రజలు తెలిపారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు



ఏరియ ప్రేక్షకుల కొరికపై
నేడే చూడండి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.15,6.15
ఏషియన్ లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30



నేడే చూడండి
దేవర
70 - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30



3D హిందీ వెర్షన్
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 1.00,2.30,6.00,7.30,8.30,11.0,11.10
Cinépolis లూలూ ఎ/సి - కూకట్‌పల్లి 5.55PM
Cinépolis సుధ–శాలిబండ 12.30,1.10,3.00, 3.40,5.30,6.10,8.00,8.40,10.30,11.10PM
INOX MP - మధీనగూడ 10.10,4.05,10.00
INOX సత్యవెక్లిప్ మాల్డ్ - కవాడిగూడ 4.20PM
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 3.45PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20PM

2D హిందీ వెర్షన్
ఏషియన్ స్పష్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 11.00PM

2D తెలుగు వెర్షన్
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00PM
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00PM
GPR కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 11.00AM

3D ఇంగ్లీష్ వెర్షన్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15,9.15PM
శ్రీసాయిరామ్–మల్కాజిగిరి 6.30,9.45PM
AMB ఎఎంబి-గచ్చిబౌలి 10.20,12.45, 3.10,4.55,5.35,8.00,10.00,10.25PM
AAA ఎఎఎ-అమీర్‌పేట్ 11.05,1.55,7.35,10.30PM
PRASAD ప్రసాద్ మల్టిప్లెక్స్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15PM
MULTIPLEX విజయలక్ష్మి–ఎల్‌బినగర్ 11.30,1.45,7.30
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 1.30PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 12.00,2.40,5.15,7.45,11.20
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,3.30,5.00,10.00
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 12.00,2.30,5.00,7.30,10.00
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 12.00,12.45,2.30,
5.00,5.45,7.30,10.00,10.45PM
Cinépolis CCPL - మల్కాజిగిరి 12.00,1.00,2.30,5.00,7.30,10.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.30,3.00,8.00,10.30
మురళి పివిఆర్ - చందానగర్ 5.00,7.30,10.00PM
మురళి పివిఆర్ - బాలానగర్ 5.00,7.30,10.00PM
రాఘవేంద్ర - మల్కాజిగిరి 7.30,10.00PM
మురళి పివిఆర్ - దిల్‌సుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00
INOX బిఎన్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.45,2.00,8.05,10.40
INOX అశోక - వైజంక్షన్ 12.20,2.55,5.30,8.05,10.40
INOX GSM - మధీనగూడ 11.20,2.40,4.30,9.40,10.40
INOX సత్యవెక్లిప్ మాల్డ్ - కవాడిగూడ 11.10,1.45,6.55,9.30
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,11.00,12.45, 2.00,5.00,6.30,8.00,9.15,11.00PM
MOVIETIME ప్లాటినమ్-గచ్చిబౌలి 10.00,12.30,2.30,3.00,5.30,8.00,10.30
సినీమార్డ్ ఎ/సి - ఆర్.సి.పురం 1.40PM
ఎంక్యూబ్- అత్తాపూర్ 11.00,1.45,4.40,7.3510.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 11.00,10.30PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.50,10.40PM
సినీప్లానెట్ - కొంపల్లి 11.00,4.40,7.35,10.30
రాధిక - కాప్రా 11.00,1.45,7.30,10.30
శివరంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00
షేహెన్‌షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్ 2.30PM
PVR ఆర్‌కె - బంజారాహిల్స్ 11.00,1.35,7.45,10.20
PVR సెక్షన్ మాల్ - కూకట్‌పల్లి 12.25,3.00,5.35,8.10,10.45
PVR గచ్చిలియా - పంజాగుట్ట 10.05,12.10,2.45,5.20,7.55,10.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.40,2.15,4.50,7.25,10.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 12.10,2.45,7.55,10.30
PVR బకాన్ - హైటెక్ సిటీ 11.15,12.40,3.15,5.50,8.25,11.00
PVR బిఎఫ్‌ఎల్‌మాల్ - మాదాపూర్ 10.35,11.25,2.00,4.35,7.10,9.45
PVR ప్రిస్టన్ - గచ్చిబౌలి 11.55,2.30,5.05,7.40,10.15PM
PVR పింట్రల్ - పంజాగుట్ట 10.50,12.40,3.15,5.50,8.25,11.00
PVR ATRIUM - గచ్చిబౌలి 10.25,11.40,2.15,4.50,7.25,10.00
PVR PRISM - గచ్చిబౌలి 10.50,12.10,2.45,5.20,7.55,10.30
GPR జిపిఆర్-కూకట్‌పల్లి 10.45,1.45PM
అపర్ణ - నల్లగండ్ల 11.10,1.15,3.45,6.05,8.20,10.45
SONY PICTURES RELEASE THROUGH NVR CINEMA 9966963111



సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
సెన్సేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్
అంజలి - సికింద్రాబాద్ 11.00,9.00
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM
AAA ఎఎఎ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM
అపర్ణ పివిఆర్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15
INOX బిఎన్ఆర్ - బంజారాహిల్స్ 2.15,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మధీనాగూడ 12.00,4.50,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00AM,10.40PM
INOX సత్యవెక్లిప్ మాల్డ్ - కవాడిగూడ 2.15,10.40PM
INOX అశోక ఎ/సి - వైజంక్షన్ 11.30AM,8.00PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM
PVR సెక్షన్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM
PVR గచ్చిలియా - పంజాగుట్ట 7.20,10.10PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.00,7.55PM
PVR ప్రిస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10AM,7.55PM
PVR బకాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 12.20,8.10PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM
Cinépolis CCPL - మల్కాజిగిరి 11.00AM,8.15PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
తాన్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
Cinépolis సుధ - శాలిబండ 12.00,5.20PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
MOVIETIME ప్రైమాల్ - సనత్